NSS Unit-I,II & NCC in association with IQAC organized an awareness program on **"Drug Abuse" on 24th June, 2023** for all the Students by **Sri.Kantipudi. Srihari garu**, Junior Civil Judge, Vuyyuru.







A.G. & S.G.Siddhartha College of Arts & Science
(Autonomous) Vuyyuru



కానూరులో కొన్ని రోజులుగా పోగుబడిన చెత్తకుప్పలను

# మత్తుకు అలవాటుపడి జీవితం నాశనం చేసుకోవద్దు

**ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి కె. శ్రీహరి**

**ఉయ్యూరు, జూన్ 24 :** మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకోవద్దని ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి కె. శ్రీహరి హితవు పలికారు. ఈ నెల 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం (యాంటీ డ్రగ్స్‌డే) పురస్కరించుకుని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, ఏజీఅండ్ఎస్‌జీ ఎస్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టాలపై కళాశాల సెమినార్‌హాల్‌లో శనివారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న జాడ్యంగా తయారైందన్నారు. సమాజానికి సవాల్‌గా మారిన ఈదురలవాటు యువత భవిష్యత్తును ఎక్కువగా ప్రభావితం చేస్తుందన్నారు. చదువుకోవాలసిన సమయంలో మత్తుకు అలవాటు పడి బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాల చట్టం ప్రకారం గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటివి తయారు చేయడం, కలిగి ఉండటం, వినియోగించడం నేరమని వివరించారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిమాణాలను తెలియజేశారు. మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటానికి అందరు సహకరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఉయ్యూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాగిత గోపిచంద్, కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీరామ్, ప్రత్యేక అధికారి కె.సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్ పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ యూనిట్ అధికారులు కె. శేఖర్‌బాబు, ఎంఎల్ఎస్ కుమారి, పి. శ్రీరామ్‌తేజ సదస్సును పర్యవేక్షించారు.




సదస్సులో మాట్లాడుతున్న
ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి కె. శ్రీహరి

...పొందిన వారికే గుర్తింపు కార్డులు

# డ్రగ్స్‌తో యువత జీవితం అస్తవ్యస్తం

**ఉయ్యూరు, న్యూస్‌టుడే:** దేశ భవిష్యత్తుకు పునాదులేసే యువత డ్రగ్స్ బారినపడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, జీవితం చిన్నాభిన్నం కాకుండా చూసుకోవాలని ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి కె. శ్రీహరి హితవు పలికారు. స్థానిక ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డ్రగ్స్ వాడకం, ఉత్పత్తి, గంజాయి వినియోగం ఇవన్నీ నేరపూరిత చర్యలని, ఈ విషయంలో చట్టం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉయ్యూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాగిత గోపిచంద్ అధ్యక్షత వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్, ప్రత్యేకాధికారి సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ జి.జె.పి.వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రసంగిస్తున్న ఉయ్యూరు
జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి కె.శ్రీహరి

జనం కోసమే జర్నలిజం

ప్రజాకాంక్ష

సమగ్ర వార్తా దినపత్రిక

25-06-23

# డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహన







**-మత్తు పదార్థాలు వినియోగిస్తే విద్యార్థుల జీవితం అంధకారంగా మారే అవకాశం ఉంది**

**-ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ శ్రీహరి**

ఉయ్యూరు (రమేష్) ప్రజాకాంక్ష, జూన్ 24: మత్తు పదార్థాలు వినియోగిస్తే విద్యార్థుల జీవితం అంధకారంగా మారే అవకాశం ఉందిని ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ కె. శ్రీహరి అన్నారు. స్థానిక అడుసుమిల్లి గోపాల కృష్ణయ్య మరియు చెఱుకు రైతుల సిద్దార్థ డిగ్రీ కళాశాలలో శనివారం డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహన కార్మక్రమం నిర్వహించచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉయ్యూరు జానియర్ సివిల్ జడ్జ్ కె. శ్రీహరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వాడకం, దానిపై ఉన్న చట్టాలను వాటి వాడకం వల్ల కలిగే నష్టాలను విధ్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉద్దేశించి శ్రీహరి మాట్లాడుతూ కళాశాల నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాల చట్టం 23 ఆగస్ట్ 1985 న లోక్ సభలో ప్రవేశపెట్టబడినదని, ఇది 14 నవంబర్ 1985 అమల్లోకి వచ్చినది. ఈ చట్ట ప్రకారం ఒక వ్యక్తి ఏదైన నార్మటక డ్రగ్ గంజాయి, కొకైన్, హెరాయిన్ పదార్థాలను ఉత్పత్తి మిగతా 2లో.

## డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహన

మొదటిపూజీ తరువాయి

చేయడం, తయారీ చేయడం, సాగు చేయడం, నిల్వ చేయడం, వినియోగించడం చట్ట విరుద్ధం. మత్తు పదార్థాలు వినియోగిస్తే విద్యార్థుల జీవితం అంధకారంగా మారే అవకాశం ఉందని, జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి. శ్రీరామ్ మాట్లాడుతూ డ్రగ్స్ దూరంగా ఉంటూ విద్యార్థులు భవిష్యత్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్, ఎన్సిసి యూనిట్ ల అధికారులు కె. శేఖర్ బాబు, ఎంసీఎస్ కుమారి శ్రీరామ్ తేజ పర్యవేక్షించగా కళాశాల ప్రత్యేక అధికారి కె. సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ జి.జె.పి వినయ్ కుమార్, [illegible] అసోషియేషన్ ప్రెసిడెంట్ గోపిచంద్ ఉపాధ్యక్షులు పల్లి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.